**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.07-05-2026 గురువారం సాయంత్రం గం.04-00 లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశము**

***

1/2- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన రెండు ప్రదేశములను అనగా 1) 53వ డివిజన్‌లోని దావాల రాజారావు కూరగాయల మార్కెట్‌లోని 1,000 చ.అడుగుల స్థలమును మరియు 2) 54వ డివిజన్‌లో నూతనముగా నిర్మించిన సచివాలయం భవనము నందలి 682 చ.అడుగుల విస్తీర్ణము గల గ్రౌండ్ ఫ్లోర్ స్థలములను సెక్షన్ 148 (2) ప్రకారము లీజును ఒక సంవత్సర కాలమునకు "సుజనా ఆలంబన" అను పేరుతో నామమాత్రపు ధరలతో పేద ప్రజలకు, నిరాశ్రయులకు, వికలాంగులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం మరియు రాత్రి భోజనం సదుపాయం మరియు సదరు ప్రదేశములకు రాలేని వారికి డోర్ స్టెప్స్ సర్వీస్ ద్వారా వారికి అందించుటకు ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేయుటకు నెలవారీ అద్దెలను అమలులో వున్న GST @ 18%తో కలిపి చెల్లించు షరతుపై మరియు లీజుకు కేటాయించు విషయమై సుజనా ఫౌండేషన్ వారికి ఇచ్చు విషయమునకు సంబంధించి, ఆఫీసు వారి రిమార్కులను కౌన్సిల్ వారి ముందుంచగా, ఆఫీసు రిమార్కులు కోరిన కౌన్సిల్ వారి తీర్మానము నెం.MC/2025-2026/810, ది.11-03-2026ను చదవడమైనది.

అందుపై శ్రీ బుల్లా విజయకుమార్, 49వ డివిజన్ కార్పోరేటర్ గారు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో, పశ్చిమ నియోజకవర్గం నందలి పేద ప్రజలకు, నిరాశ్రయులకు, వికలాంగులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం మరియు రాత్రి భోజనం అందించుటకుగాను ఫుడ్ కోర్టులు ఏర్పాటు కొరకు విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన 53వ డివిజన్ లోని దావాల రాజారావు వెజిటబుల్ మార్కెట్ మరియు 54వ డివిజన్ లోని సచివాలయము, గ్రౌండ్ ఫ్లోర్ ఖాళీగా వున్నవని మా పరిశీలనలో గుర్తించడమైనదని, సదరు పై తెలిపిన ప్రదేశము నందు **"సుజనా ఆలంబన"** అను పేరుతో నామమాత్రపు ధరలతో పేద ప్రజలకు, నిరాశ్రయులకు, వికలాంగులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం మరియు రాత్రి భోజనం సదుపాయం మరియు సదరు ప్రదేశములకు రాలేని వారికి డోర్ స్టెప్స్ సర్వీస్ ద్వారా వారికి అందించుటకు ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేయుటకు పై తెలిపిన ప్రదేశములు మార్కెట్ వాల్యూ ప్రకారము అద్దెలు నిర్ణయించి, నామినేషన్ పద్ధతిపై లీజుకు సుజనా ఫౌండేషన్ వారికి ఇవ్వవలసినదిగా చేసిన ప్రతిపాదనపై ఆఫీసు రిమార్కులు కోరిన కౌన్సిల్ వారి తీర్మానము నెం.MC/2025-2026/457, Dt.10-12-2025ను చదవడమైనది.

అందుపై తెలియజేయునదేమనగా, 54వ డివిజన్‌లో నిర్మించిన సచివాలయం భవనం యొక్క గ్రౌండ్ ఫ్లోర్ ఓపెన్ నిర్మాణం ఖాళీగా ఉన్నదని మరియు మొదటి అంతస్తులో వార్డు సచివాలయాలు నెం.174 & 186లు ఉన్నవని, మరియు 53వ డివిజన్‌లోని దావాల రాజారావు కూరగాయల మార్కెట్‌లోని 85 ప్లాట్‌ఫారమ్‌లలో లీజుదారులు వ్యాపారం చేయనందున, అదేవిధముగా అద్దె బకాయిలు చెల్లించనందున దావాల రాజారావు కూరగాయల మార్కెట్ ప్లాట్‌ఫారమ్‌ల లీజులను ది.05-02-2026న రద్దు పరచుచూ లీజుదారులకు ఉత్తర్వులు జారీ చేయడమైనది. తద్వారా దావాల రాజారావు కూరగాయల మార్కెట్ ప్రస్తుతం ఖాళీగా వున్నది.

సెక్షన్ 148 (2) కింద బహిరంగ వేలం ద్వారా కాకుండా ఆస్తిని లీజుకు ఇచ్చే అధికారం కమిషనరు వారికి ఉంటుంది, ఇది అసాధారణమైన సందర్భాలలో చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించడానికి, స్వయం ఉపాధిని ప్రోత్సహించడానికి లేదా సామాజిక లక్ష్యాలను సాధించడానికి రాయితీ అవసరమయ్యే సమాజాన్ని ప్రోత్సహించడానికి మాత్రమే ఉంటుంది, కానీ అతను ప్రైవేట్ వ్యక్తుల కోసం వ్యాపార ప్రాంగణాన్ని లీజుకు ఇవ్వాలనుకున్నప్పుడు, దానిని బహిరంగ వేలం ద్వారా మాత్రమే లీజుకు ఇవ్వాలి కానీ ఇతరత్రా కాదు. మున్సిపల్ కార్పొరేషన్ ఖర్చుతో ఒక ప్రైవేట్ పార్టీకి ప్రయోజనం చేకూర్చే విధంగా కమిషనర్ / స్టాండింగ్ కమిటీ వ్యవహరించకూడదనేది తప్పనిసరి పరిణామం.

తదుపరి, గౌరవ హైకోర్టు వారు W.A.No.676/2017 కేసులో ది.16-06-2017న వెలువరించిన తీర్పు నందు A.P. Municipalities (Regulation of Receipts & Expenditure) Rules, 1968 నందలి Rule-12 (4) మునిసిపల్ కార్పొరేషన్స్ కి వర్తించవని ఉత్తర్వులు జారీ చేసినందున, G.O.Ms. No.56, MA&UD Department, Dt.05-02-2011 నందు జారీ చేసిన ఉత్తర్వులకు పూర్వము అనుసరించిన విధానము ప్రకారము అనగా, 1) భవన పరిసరములలో

కొనసాగుచున్న అద్దె విలువ లేదా 2) ప్రస్తుతము సదరు ప్రాంగణమునకు చెల్లించుచున్న అద్దెపై 33 1/3% పెంపుదలలలో అత్యధికముగా వున్న మొత్తమును అద్దె విలువగా నిర్ణయించవలసియున్నది.

అందుపై, 53వ డివిజన్‌లోని దావాల రాజారావు కూరగాయల మార్కెట్‌లోని 1,000 చ. అడుగులుకి G.O.Ms.No.56 కు మునుపటి విధానం ప్రకారం నెలవారీ అద్దెను ఈ క్రింది పట్టికలో తెలియజేయడమైనది.

| వ.నెం. | **కాంప్లెక్స్ పేరు** | విస్తీర్ణము చ.అ.లలో | ప్రస్తుత నెలవారీ అద్దె (రూ.లలో). | 33 1/3% పెంపుదల చేయగా, ప్రస్తుత నెలవారీ అద్దె (రూ.లలో). | చుట్టుపక్కల ఉన్న అద్దెలతో లెక్కించగా, ప్రస్తుత నెలవారీ అద్దె (రూ.లలో). | ఆఫీసు వారు నిర్ణయించిన నెలవారీ అద్దె (ఏది ఎక్కువైతే అది – Col. No.5 or 6) (రూ.లలో). |
|---|---|---|---|---|---|---|
| **1** | **2** | **3** | **4** | **5** | **6** | **7** |
| 1 | దావాల రాజారావు కూరగాయల మార్కెట్ కొంత భాగం | 1,000 | 12,240/- | 16,330/- | 14,000/- | **16,330/-** |

మరియు 54వ డివిజన్‌లో నూతనముగా నిర్మించిన సచివాలయం భవనం నందలి 682 చ.అడుగుల విస్తీర్ణము గల గ్రౌండ్ ఫ్లోర్ నకు G.O.Ms.No.21, MA & UD (J2) విభాగం, తేది.18-01-2013 ప్రకారం నెలవారీ అద్దెను ఈ క్రింది పట్టికలో తెలియజేయడమైనది.

| వ.నెం. | **కాంప్లెక్స్ పేరు** | విస్తీర్ణము చ.అ.లలో | G.O.Ms.No.21 (కొత్త బిల్డింగ్ లకు) ప్రకారం, లెక్కించిన నెలవారీ అద్దె (రూ.లలో). |
|---|---|---|---|
| **1** | **2** | **3** | **4** |
| 1 | 54వ డివిజన్‌లో నూతనముగా నిర్మించిన సచివాలయం భవనం నందలి గ్రౌండ్ ఫ్లోర్ | 682 | 17,679/- |

పై పట్టికలలో తెలియజేసిన రెండు ప్రదేశములలో నెలవారీ అద్దెలను అమలులో వున్న GST @ 18%తో కలిపి చెల్లించు షరతుపై మరియు సెక్షన్ 148 (2) ప్రకారము లీజును ఒక సంవత్సర కాలమునకు “సుజనా ఆలంబన” అను పేరుతో నామమాత్రపు ధరలతో పేద ప్రజలకు, నిరాశ్రయులకు, వికలాంగులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం మరియు రాత్రి భోజనం సదుపాయం మరియు సదరు ప్రదేశములకు రాలేని వారికి డోర్ స్టెప్స్ సర్వీస్ ద్వారా వారికి అందించుటకు ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేయుటకు లీజుకు కేటాయించు విషయమై సుజనా ఫౌండేషన్ వారికి ఇచ్చు విషయమునకు సంబంధించి, ఆఫీసు వారి రిమార్కులను కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(Rc.N1-102514/2026 – E.No.116672)

సెక్రటరీ, 7/5/26
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
జిల్లా కలెక్టర్, కృష్ణా వారికి.

నకలు: అందరు అధికారులకు,
,, : కమీషనరు గారి టేబుల్ నకు,
,, : నోటీసు బోర్డునకు.

పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీమతి కె.వసంతలక్ష్మి, బి.కామ్.,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు కలెక్టర్, NTR జిల్లా.

**ఆర్ సి. ఎమ్2-103325/2021, తేది.07-05-2026**

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – కౌన్సిల్ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.07-05-2026 గురువారం సాయంత్రం గం.04-00 లకు జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశపు తీర్మానము పంపడమైనది.

భవదీయ,

7/5/26

సెక్రటరీ.

7/5/26 H2

7.5.26

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు.

నకలు: కమీషనరు గారి టేబుల్ నకు.

**ది.07-05-2026 గురువారం సాయంత్రం గం.04-00 లకు జరిగిన**
**కౌన్సిల్ వారి సమావేశపు తీర్మానము**

| | |
|---|---|
| 1/2 | ఆమోదించడమైనది. |

సం./- డా. జి. లక్ష్మీశ,
ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు కలెక్టర్, NTR జిల్లా.

// నకలు //

7/5/26

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

7/5/26 H2

7.5.26